# అనుబంధప్పు పాఠాలు

# యోహాను 14-17 పై యితర కామెంట్లు

**14:1:** "దేవునియందు విశ్వాస ముంచుచున్నారు; నాయందును విశ్వాసముంచుడి" అనేది సూచించేది. లేక "దేవునియందు విశ్వాసముంచుచున్నారు నాయందును విశ్వాసముంచుడి" అనేది అవసరమైంది.

**14:2:** "నివాస స్థలములు" (NASB), "భవనాలు" (KJV), "గదులు" (NIV) అని తర్జుమా చేయబడిన గ్రీకు పదము "నివాసాలను" సూచిస్తుంది. అదే పదం "నివాస స్థలము" (NASB, KJV) అని 14:23లో తర్జుమా చేయబడింది. పరలోకము శాశ్వతమయ్యిందని యిది సూచిస్తుంది. "అనేక నివాసములు" అనేది చాలినంత ఏర్పాటుందని సూచిస్తుంది.

**14:8:** నిర్గమ. 33:20లోని దేవుని మాటలు ఫిలిప్పు మనస్సులో ఉండియుండవచ్చు. "నీవు నా ముఖమును చూడజాలవు; ఏ నరుడును నన్ను చూచి బ్రదుకడు"!

**14:9:** "నన్ను చూచినవాడు తండ్రిని చూచియున్నాడు" అని యేసు అన్నారు. మనం క్రీస్తును గూర్చి అధికంగా తెలిసికొంటున్న కొలది దేవుని శీలాన్ని గూర్చి మనం ఎక్కువ తెలిసికొన్న వారమైయుంటాం.

**14:22:** ఇస్కరియోతు కాని యూదా కూడ యూదా అనే పిలువబడ్డాడు. ఇతడు "యాకోబు కుమారుడైన యూదా," లేక "తద్దయి."[1] అపార్థం చేసికొన్న భావాన్ని బట్టి, క్రీస్తు భౌతికమైన రాజ్యంపై రాజకీయంగా ఏలుబడి చేస్తాడని తలంచాడు. అదే వాస్తవమై యుంటే, క్రీస్తు లోకానికి తన్నుతాను ఎందుకు బయలుపరచుకోరు?

**14:26; 16:13:** క్రొత్త నిబంధన అంతా దైవప్రేరేపణవలన బయలుపరచబడిందనే అంశాన్ని గూర్చి ఈ రెండు లేఖన భాగాలు తెలుపుతాయి: ప్రభువు అపొస్తలులకు ఏమి బోధించారో (సువార్త రచనలు), వాటిని అపొస్తలులకు జ్ఞాపకంచేయడం పరిశుద్ధాత్మ సమస్తాన్ని అపొస్తలులకు బోధిస్తాడనేది (అపొస్తలుల కార్యాలు, పత్రికలు), సంభవింపబోవు సంగతులను తెలుపును అనేది (ప్రకటన గ్రంథం).

**14:28:** "తండ్రి నాకంటె గొప్పవాడు," అని క్రీస్తు చెప్పినప్పుడు, ఆయన తనకు దేవత్వంలో పాలులేదని గాని, ఆయనతో సమానత్వం లేదనిగాని చెప్పలేదు (యోహాను 10:30 చూడు). ఆయన తన భూసంబంధమైన పరిస్థితిని గూర్చి మాట్లాడుతున్నారు. మనుష్య పోలిక ధరించుకొనడానికి ఆయన తన్ను రిక్తునిగా చేసికొన్నారు (ఫిలిప్పీ. 2:6-8). ఆయన తిరిగి తండ్రియొద్దకు వెళ్లినప్పుడు, తన పరిమితులలో లేక హద్దులలోనుండి విడిపింపబడినవారై, తన గత మహిమకు పునరుద్ధరింపబడ్డారు (యోహాను 17:5; ఫిలిప్పీ. 2:9-11).

**14:30; 16:11:** "ఈ లోకాధికారి" సాతాను, సాతానుతో ఆయన కడసారి యుద్ధం

సిలువపై నియమించబడింది (యోహాను 12:31, 32; హెబ్రీ. 2:14). మనతో చేసే యుద్ధాల్లో సాతాను గెలుపొందగలడు, ఎందుకంటె పాపం చేశామనే నేరం వాడు మనపై మోపుతాడు, కాని క్రీస్తు పాపమేమియు చేయలేదు (హెబ్రీ. 4:15). "వానితో నాకు సంబంధమేమియు లేదని క్రీస్తు చెప్పగలరు."[2] "క్రీస్తు మీద పెత్తనం చెలాయించడానికి అపవాదికి ఏ విధమైన హక్కో అధికారమో లేదు."[3]

**15:1:** "నిజమైన ద్రాక్షవల్లిని" అని క్రీస్తు చెప్పినప్పుడు, "తక్కిన ద్రాక్షవల్లులన్నీ నకలుగాను ఆయన అసలైన ద్రాక్షవల్లిగాను పేర్కొన్నారు."[4] పాతనిబంధనలో, ద్రాక్షావల్లి ఇశ్రాయేలుకు గురుతుగా ఉంది (కీర్తన. 80:8; యెషయా 5:1-7; యిర్మీయా 2:20, 21; యెహెజ్కేలు 15:1-8; 19:10-14; హోషేయ 10:1).

**15:2:** పనికిరాని తీగెలను "తీసిపారవేసే" దేవుని పని, తన పిల్లలను ప్రేమతో క్రమంలో పెట్టే దానిగూర్చి మాట్లాడుతుంది (హెబ్రీ. 12:4-13 చూడు).

**15:15:** చట్టంగా, వివరణలేకుండానే బానిసలకు పనులు నియమించబడతాయి. దానికి భిన్నంగా, ఏదైనా చేయుమని స్నేహితులను కోరితే సాధారణంగా ఎందుకు చేయమని కోరుతున్నారో వివరిస్తారు. దేవుని ప్రత్యక్షతలను ఆయన తన అపొస్తలులతో పంచుకొంటున్నందున, ఆయన వారిని స్నేహితులని పిలుస్తున్నారు.

**15:20ఔ:** ఇది యోహాను 13:16ను సూచిస్తుంది.

**15:22, 24:** తాను రాకుంటే యూదులకు పాపం లేకుండా ఉండేదని యేసు చెప్పడం లేదు. మనమందరం పాపం చేశాం (రోమా. 3:23), విషయం ఎరుగనంత మాత్రాన అది పాపం చేయడానికి సాకైయుండదు (అపో. 17:30). వారి మధ్య అద్భుతాలు చేస్తూ బోధించుతూ ఉండకపోయినట్టయితే, తన్ను నిరాకరించిన దోషం యూదులకు లేకుండేదేయని ఆయన అన్నారు, ఆయన అరుదెంచినందున, వారు నిరుత్తరులైయున్నారు.

**15:25:** ఈ కొటేషన్ కీర్తన. 35:19; 69:4 నుండి వచ్చింది.

**15:26, 27:** అపొస్తలులు రెండు విధాలుగా సాక్షులైయుంటారు: తాము వ్యక్తిగతంగా గమనించినదాని కంతటికి సాక్షులైయుంటారు (27 వ. ; అపో. 1:22). రెండవదిగా, పరిశుద్ధాత్మ యొక్క సాక్ష్యాన్ని కూడా వారు ప్రచురం చేస్తారు (26 వ.).

**16:5, 6:** "పేతురు-ప్రభువా, నీవెక్కడికి వెళ్లుచున్నావని" అడిగాడు (యోహాను 13:36); తోమా ఏమో, ఆయన "ఎక్కడికి" వెళ్ళేది వారికి తెలియదేయని ఆశ్చర్యపోయాడు (14:5). కావున, యేసు, "నీవెక్కడికి వెళ్ళుచున్నావని, మీరెవ్వరు అడగలేదు" అని అన్నప్పుడు కేవలం ప్రశ్నించడంకంటే అధికమైన దానిని మాట్లాడారు. వారు నిజంగా మాటలు ఉపయోగించినా, ఆయన వెళ్లే స్థలాన్ని గూర్చి తెలిసికోవాలనే అభిలాషతో వారు అడిగినట్టు లేరు. కేవలం ఆయన వారిని విడిచి వెళ్లుతున్నాడనే సందేశం వారి హృదయాలను దుఃఖంలో ముంచింది.

**16:20:** ఆయన మృతినొందగా లోకం ఆనందిస్తుంది (లూకా 22:5), ఆయనను ప్రేమించినవారైతే విలపిస్తారు (యోహాను 20:11).

**16:21, 22:** శిశువును కనే స్త్రీకి వేదనను కలిగిస్తుంది, కాని అ శిశుజన్మ తరువాత సంతోషాన్ని తెచ్చిపెట్టుతోంది. ఆలాగే, క్రీస్తు మరణం తన అనుచరులను నిరాశ

కలిగించినా, నేడు ఆయన మరణం లోకాన్ని ఆనందంతో నింపుతోంది.

**16:23:** ఆ సమయంలో అపొస్తలులు ప్రశ్నలతో నింపబడియున్నారు (13:36; 14:5, 8); అయితే క్రీస్తు తండ్రియొద్దకు ఆరోహణమైన తరువాత, వారు యికను ఆయనను ప్రశ్నలు అడిగే అవసరముండదు. దేవుడు (పరిశుద్ధాత్మ ద్వారా) వారు ఎరుగవలసిన దానినంతటిని తెలియజేస్తాడు.

**16:26, 27:** వారిపట్ల క్రీస్తు దేవునికి విజ్ఞాపన చేయనని ఆయన అనలేదు. ఈ పాఠంలో గుర్తించినట్టే, ఆయన మన విజ్ఞాపన కర్త. వారికి సహాయము చేయునట్లు తండ్రిని సమ్మతింపజేయడం అనవసరమని ఆయన నొక్కిచెప్పుతున్నారు – ఎందుకంటే, తండ్రియే వారిని ప్రేమిస్తున్నాడు.[5] తన పిల్లలకు సహాయం చేయునట్లు ఆయనను ఒప్పించడానికి వేరే ఏ యితర మానవ కల్పితమైన “మధ్యవర్తులు” (మరియు యితర “పరిశుద్ధు”లతో సహా) ఎవరూ దేవునికి అక్కరలేదు.

**16:32:** ఒంటరితనం భయంకరం, కాని ఓ క్రైస్తవుడు నిజంగా ఎన్నడే ఒంటరివాడుకాడు. ఎందుకంటే, వాని తండ్రి ఎల్లప్పుడు వానికి సమీపంగా ఉంటాడు (2 తిమోతి. 4:16–18తో పోల్చి చూడు).

**17:2:** దేవుడు క్రీస్తుకు పరలోకమందును భూమిమీదను సర్వాధికారమిచ్చాడు (మత్తయి 28:18).

**17:3:** దేవునితోను క్రీస్తుతోను నిత్యత్వమంతటిలో ఉండడం నిత్య జీవమని నిర్వచింపవచ్చు. నిత్యత్వమంతటిలో దేవునితోను క్రీస్తుతోను వేరుచేయబడడం నిత్య మరణమని నిర్వచింపవచ్చు (2 థెస్స. 1:9 చూడు). ఒక విధంగా, దేవునిని క్రీస్తును మనము “ఎరిగి” (సన్నిహిత సంబంధం కలిగి)యున్నందున, నేడే మనం నిత్య జీవం గలవారమైయుంటాం. (అయితే భూమిమీద జీవించే ఈ కాలంలో ఈ బాంధవ్యాన్ని తెంపివేసికొనే అవకాశముంది, ఆలాగున ఆ ఆశీర్వాదం పోగొట్టుకునే అవకాశం కూడ ఉంది [యోహాను 15:6 చూడు]).

**17:11, 14, 16:** అపొస్తలులవలెనే మనం కూడా “లోకంలోనే ఉన్నాం” (11 వ.), కాని మనం “లోక సంబంధులం” కాము (14, 16 వచనాలు).

**17:12:** “నాశన పుత్రుడు తప్ప ఎవడును నశించలేదు” అనే ప్రతిపాదన ఆయన మృతినొందిన తోడనే అపొస్తలులు మృతినొందరని ముందుగా చెప్పడమయ్యింది (యోహాను 18:8, 9 చూడు). “నాశన పాత్రుడు (పుత్రుడు)” యూదా. యూదా నిత్య నాశనం అనుభవించడానికే నశించిపోయాడు. క్రీస్తును అప్పగించినందుకు మారు మనస్సుపొంద తప్పిపోయాడు.

**17:17ఎ, 19:** “పరిశుద్ధ పరచడమంటే”, “ప్రత్యేకించడం” మనం వాక్యానికి లోబడి క్రైస్తవులమైనప్పుడు దేవుని సేవకొరకు మనం “ప్రత్యేక పరచబడతాం” (1 కొరింథీ. 6:11 చూడు).

**17:18:** దేవుడు తన కుమారుని లోకంలోనికి పంపాడు (17;3, 8, 21, 23, 25లను చూడు). క్రీస్తువారు తన “అపొస్తలులను” పంపుతారు, అపొస్తలుడు అనే మాటకు “పంపబడినవాడని” అర్థం.

సూచనలు

[1]"క్రీస్తు జీవితం, 2" చూడు. [2]నామీద వానికే పట్టు (ప్రాబల్యం) లేదు. [3]J. W. McGarvey and Philip Y. Pendleton, *The Fourfold Gospel or A Harmony of the Four Gospels* (Cincinnati: Standard Publishing Co., 1914), 666. [4]Warren W. Wiersbe, *The Bible Exposition Commentary,* vol. 1 (Wheaton, Ill.: Victor Books, 1989), 355. [5]"క్రీస్తు జీవితం. 1," చూడు.

---

## జయము మనదే

"మన పక్షంగా పరలోకసంబంధమైన మన ప్రభువుయొక్క విజ్ఞాపన దుష్టునినుండి మనలను కాపాడడం మీద కేంద్రీకరింపబడియుంటుంది. అపవాది ఈ లోకాధికారియు, ఈ యుగ సంబంధమైన దేవతయునైయున్నాడు. సాతాను మనకంటె బలవంతుడైనా, వాడు క్రీస్తు ప్రభువుచే ఓడింపబడినవాడైయున్నాడు. మనం క్రీస్తు ప్రభువుమీద ఆధారపడియున్నట్టయితే, ఆయన మనలను కాపాడి, దుష్టుడు మనలను ముట్టలేకుండు నట్టు చేయగలరు (1 యోహాను 5:18). ఈ సత్యానికి ఉదాహరణ నిర్గ. 17:8–13లో ఉంది. అమాలేకీయులు ఇశ్రాయేలీయులపై దాడిచేశారు. అప్పుడు మోషే యెహోషువను సైన్యంతో పంపి, తాను తన చేతిలోని దేవుని కర్రతో కొండమీదికి వెళ్లాడు. మోషే చేతులెత్తినప్పుడు. ఇశ్రాయేలీయులు జయించారు. అతని చేతులు క్రిందికి దిగినప్పుడు, ఇశ్రాయేలీయులు పతనమౌతున్నారు. గనుక అహరోనును హోరును మోషే చేతులను ఎత్తిపట్టారు, అప్పుడు ఇశ్రాయేలీయులు తమ శత్రువులను తుడిచివేశారు. మన ప్రభువు మనపక్షముగా పరలోకమందు విజ్ఞాపన చేస్తూ ఉంటారు. మరియు ఆయన చేతులు బరువెక్కి క్రిందికి పడవు. విశ్వాసంతో మనమాయనవైపు చూచినట్టయితే, లోకానికి విరోధంగా మనం పోరాడినప్పుడు, ఆయన మనకు విజయం ప్రసాదిస్తాడు."

*The Intercessory Prayer of Jesus*
Warren W. Wiersbe

# ప్రవచనములోని క్రీస్తు

## (యోహాను 5:30-47)

"అయితే యోహాను సాక్ష్యముకంటె నాకెక్కువైన సాక్ష్యము కలదు; అదేమనిన, నేను నెరవేర్చుటకై తండ్రి యే క్రియలను నా కిచ్చియున్నాడో, నేను చేయుచున్న ఆ క్రియలే తండ్రి నన్ను పంపియున్నాడని నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి ... లేఖనముల యందు మీకు నిత్య జీవము కలదని తలంచుచు వాటిని పరిశోధించుచున్నారు, అవే నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి. అయితే మీకు జీవము కలుగునట్లు మీరు నాయొద్దకు రానొల్లరు ... నేను తండ్రియొద్ద మీ మీద నేరము మోపుదునని తలంచకుడి; మీరాశ్రయించుచున్న మోషే మీమీద నేరము మోపును. అతడు నన్ను గూర్చి వ్రాసెను గనుక మీరు మోషేను నమ్మినట్టయిన నన్నును నమ్ముదురు. మీరతని లేఖనములను నమ్మనియెడల నా మాటలు ఏలాగు నమ్ముదురనెను" (యోహాను 5:36-47).

### పరిచయం

నీవు జన్మించడానికి వందలాది సంవత్సరాలకు ముందు : నీ జన్మ సమయము, నీ జన్మ స్థానము, నీ కుటుంబ పూర్వచరిత్ర, నీ శీలము, నీ జీవితానికి సంబంధించి అనేక సంఘటనలు, నీవు ఎలా చనిపోబోతావో దాని విషయంలో తేటైన చిత్రము ముందుగా చెప్పగలిగియుంటే, ఎలా ఉంటుంది? అసాధ్యమనిపించదు? అది మానవ మాత్రునికి అసాధ్యమే, కాని దేవునికి కాదు. యేసు జన్మించడానికి వందల సంవత్సరాలకు ముందే సంపూర్ణమైన ఆయన జీవిత గాథ వ్రాయబడింది!

### పాత నిబంధన ప్రవచనపు బలము

తన దేవత్వానికి యేసు నలుగురు సాక్షులను పేర్కొన్నారు (యోహాను 5:30-47). వీటిలో ఒకటి లేఖనాలు[1] పాత నిబంధన మెస్సీయను గూర్చి స్థిరముగా చాటుతుంది (లూకా 24:25-27). ఆ చెప్పుకొనడం ఎంత సాహసంతో కూడిందో. యూదులు విషయం ఎరుగనివారేమి కాదు; వారికి లేఖనాలు తెలుసు. వారు మెస్సీయకొరకే ఎదురు చూస్తున్నారు. నటించే ఎవని జీవితాన్నైనా వారు పరిశీలించియుండగలిగేవారే. మెస్సీయ కొరకు నియమింపబడిన ప్రతిదానిని యేసు నెరవేర్చినట్టు చెప్పుకున్నారు. వాటిలో దేనిని వారు కాదనలేకపోయారు. యేసు జీవితంగాని, ఆయన పరిచర్యగాని, కేవలం ఏ ఒక్క ప్రవచనాన్నైనా నెరవేర్చలేకపోయి ఉండినట్టయినా, అదే ఆయన చెప్పుకొన్న దానినంతటిని రద్దుపరచియుండేదే.

పెంతెకొస్తు దినం తరువాత, అపొస్తలులు బోధింపనారంభించి, యేసే మెస్సీయ అనే వాస్తవాన్నే స్థిరపరచబూనారు. అప్పుడు కూడా, యూదులలో పండితులైన ఎవడును

ఆ వాస్తవాన్ని కాదనలేకపోయారు. యేసు నాడు – నేడును దేవుని కుమారుడైయున్నాడు. కేవలం నరమాత్రుడెవడును యేసు నెరవేర్చగలిగిన ప్రవచనాలను నెరవేర్చగలిగి యుండేవాడుకాడు. ఏ మోసగాడును యూదులను నిజంగా మోసగించగలిగేవాడు కాడు. అనేక ప్రవచనాలను వందలకొలది మంది పండితులు ఒకడు చెప్పుకునే ప్రతి క్లెయిమ్‌ను లేఖనాలతో పోల్చి చూచినప్పుడు, మోసగాడని పట్టబడకపోడు.

పైగా, ప్రవచనాలలో అనేక విషయాలు, ప్రత్యేకించి ఆయన పితరులు, ఆయన జన్మస్థానము, శిశువుగా ఐగుప్తుకు కొనిపోబడడం వంటివి ఆయన స్వాధీనంలో లేవు. ఆలాటి ప్రవచనాల నెరవేర్పు కల్పించడానికి వీలుండదు. తానేమైయున్నారో ఆ రీతినే మనం యేసును అంగీకరింపవలసియుంది!

## పాత నిబంధన ప్రవచనపు నెరవేర్పు

మెస్సీయను గూర్చిన ప్రవచనము ఆది. 3:15, 12:3లతో ఆరంభమౌతుంది. యుగముల అంధకారంలోగుండా మనుష్యులు తడువులాడుతూ పరిశీలించినప్పుడు, రక్షకుని రాకకొరకు కనిపెట్టేలా అవి వారిని ప్రేరేపించాయి.

మెస్సీయను గూర్చిన వందలాది ప్రవచనాలు పలుకబడ్డాయి. అయితే మన పాయింటును స్థాపించడానికి సరిపోతాయి. ఆయన జననానికి వందల సంవత్సరాలకు ముందుగా వ్రాయబడిన లేఖనాలను యేసు నెరవేర్చారు.

**సమయము**

మెస్సీయ రాజ్యము ఎప్పుడు స్థాపింపబడుతుందో, ఆ సమయాన్ని గూర్చి పాతనిబంధన సూచిస్తుంది. నాల్గవ ప్రపంచ మహాసామ్రాజ్యమైన రోమా సామ్రాజ్యాన్ని సూచిస్తూ, దానియేలు 2:44 యిలా అంటుంది: “ఆ రాజుల కాలములలో పరలోక మందున్న దేవుడు ఒక రాజ్యము స్థాపించును. దానికెన్నటికిని నాశనము కలుగదు …” యేసు క్రీస్తు జననపు వర్ణనను ఆరంభించుతూ, రోమా చక్రవర్తియైన కైసరు ఔగుస్తు ప్రజాసంఖ్య తీయ నాజ్ఞాపించినట్టు లూకా 2:1 సూచిస్తుంది.

“యెరూషలేమును మరల కట్టించవచ్చునని ఆజ్ఞ బయలుదేరిన సమయము మొదలుకొని [మెస్సీయ] అభిషిక్తుడగు అధిపతి వచ్చువరకు ఏడు వారములు పట్టునని స్పష్టముగా గ్రహించుము …” అని దానియేలు 9:25 ప్రత్యేకించి చెప్పుతుంది. ప్రస్తావించబడిన వారములను లెక్కించడంలో కొన్ని కష్టమైన ప్రశ్నలు కలిగినా, సాధారణమైన ఉద్దేశం తేటగానే ఉంది: ఒక ప్రధానమైన సంఘటన రానైయున్నదనడంలో ఏ సందేహం లేదు. “తిరుగుబాటును మాన్పుటకును, పాపమును నివారణ చేయుటకును, దోషము నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయుటకును, యుగాంతము వరకుండునట్టి నీతిని బయలుపరచుటకును, దర్శనమును, ప్రవచనమును ముద్రించుటకును, అతి పరిశుద్ధ స్థలమును అభిషేకించుటకును, నీ జనమునకును పరిశుద్ధపట్టణమునకు డెబ్బది వారములు విధింపబడెను” (దానియేలు 9:24). Neale Pryor అన్నట్టు “సంగతులన్నిటిని

మెస్సీయ తెలుపును."[2]

ప్రభువు తన ఆలయమునకు హఠాత్తుగా వచ్చునని మలాకీ 3:1లో ప్రవక్త సూచించాడు. యేసు క్రీస్తు తన పరిచర్యను ఆరంభించినప్పుడు, హేరోదుచే దేవాలయం కట్టబడుతుంది.

## క్రీస్తు వంశావళి

ఆదికాండం 22:18లో దేవుడు అబ్రాహాముకు యిలా వాగ్దానం చేశాడు: "మరియు నీవు నా మాట వినినందున భూలోకములోని జనములన్నియు నీ సంతానమువలన ఆశీర్వదింపబడును ..." అబ్రాహాము మనుమడైన యాకోబు (ఇశ్రాయేలు) తన కుమారులను దీవించుతూ యిలా ప్రవచించాడు: "షిలోహు వచ్చువరకు యూదా యొద్దనుండి దండము తొలగదు అతని కాళ్ల మధ్యనుండి రాజదండము తొలగదు ..." (ఆది. 49:10). యిర్మీయా 23:5, 6లో మనం యిలా చదువుతాం "... నేను దావీదునకు నీతి చిగురు పుట్టించెదను; అతడు రాజై పాలన చేయును ..." మెస్సీయ వంశావళిలో అబ్రాహాము, యూదా, దావీదు చేర్చబడవలసియుండెను. మత్తయి 1:2, 3, 6 వచనాలలోని వంశావళిని చూడు. ఆ జాబితాలో అబ్రాహాము, యూదా, దావీదు అనేవారు ప్రభువైన యేసు యొక్క వంశావళిలో చేర్చబడ్డారు. యేసు అబ్రాహాము వంశపువాడని (గలతీ. 3:16). యూదా (హెబ్రీ. 7:14), దావీదు (2 తిమోతి 2:8) సంతతివాడని యితర లేఖనాలు కూడ సూచిస్తున్నాయి.

## క్రీస్తు జనన స్థలము

ఈ ప్రవచనము మీకా 5:2లో యివ్వబడింది: "బేత్లెహేము ఎఫ్రాతా, ... నాకొరకు ఇశ్రాయేలీయులను ఏలబోవువాడు నీలోనుండి వచ్చును; పురాతన కాలము మొదలుకొని శాశ్వతకాలము ఆయన ప్రత్యక్షమగుచుండెను." మెస్సీయ ఎక్కడ పుట్టును? అనే హేరోదు ప్రశ్నకు, దానికి సంబంధించిన ప్రవచనాన్ని ఎరిగిన యూదామత పండితులు సరియైన బదులిచ్చారు (మత్తయి 2:5, 6). ఆయన ఎక్కడ జన్మిస్తారని ప్రవక్త తెలిపాడో ప్రభువైన యేసు అక్కడే జన్మించారు (లూకా 2:4-6).

## క్రీస్తు జీవితము

మెస్సీయ జీవితాన్ని గూర్చి పాత నిబంధనలో అనేక వాస్తవాలు యివ్వబడ్డాయి. ఇవన్నీ ప్రభువైన యేసు జీవితంలో నెరవేర్చబడ్డాయి. మెస్సీయ "ఐగుప్తునుండి పిలువబడవలసి" యుంది (హోషేయ 11:1; మత్తయి 2:13-15). అనుకూలంకాని పరిస్థితులలో ఆయన పెదుగుతారు (యెషయా 53:2; మత్తయి 2:19-23; యోహాను 1:46). తన కొరకు మార్గము సిద్ధపరచే ఏలీయా వంటి ఒకని పరిచర్య ఆయనకు ముందుగా వస్తుంది (యెషయా 40:3; మలాకీ 3:1; మత్తయి 17:10-13; మార్కు 1:2-4; లూకా 1:17లను చూడు). ఆయన తన పరిచర్యలో ఎక్కువ మేలు చేస్తారు (యెషయా 35:5, 6; మత్తయి 11:2-5; లూకా 7:21, 22లను చూడు) అయినను, ఆయన ద్వేషింపబడి తృణీకరింపబడతారు

(యెషయా 53:3; యోహాను 1:11; 15:18, 24లను చూడు).

### క్రీస్తువారి చివరి వారం

రాజు గార్దభము మీద యెరూషలేములోనికి వస్తున్నట్టు జెకర్యా వర్ణించాడు; యిది విజయోత్సవంతో యేసు ప్రవేశాన్ని తేటగా ప్రవచించింది (జెకర్యా 9:9; మార్కు 11:1–10). ప్రవక్త ముప్పది వెండినాణెములను గూర్చియు, కుమ్మరివానికి దేవాలయంలో అవి పారవేయబడినట్టును ప్రవచించాడు. ఇది క్రీస్తును అప్పగించడంలో నెరవేర్చబడింది (జెకర్యా 11:12, 13; మత్తయి 26:14; 27:5–7). యేసు మరణానికి నడిపించిన వేదనకరమైన సంఘటనలను గూర్చిన వివరాలను యెషయా యిచ్చాడు (యెషయా 50:6; 53:7; అపొ. 8:32–35లో చూడు).

### క్రీస్తు మరణం

మెస్సీయ "నిర్మూలము చేయబడును" అని పాతనిబంధన తెలిపింది – అంటే దారుణ మరణం (యెషయా 53:8; దానియేలు 9:26) – విసర్జించబడడం (కీర్తన. 22:1, 6–8, 16–18) అనేది అందులో గుప్తమైయుంది. ఆయన పొడవబడతాడని (కీర్తన 22:16; జెకర్యా 12:10), అయినను ఆయన ఎముకలలో ఏదియు విరిగిపోదని చెప్పబడింది (కీర్తన 34:20). యింకా ఈలాటి ప్రవచనాలు ప్రభువైన యేసు మరణంలో నెరవేర్చబడ్డాయి (యోహాను 19:23, 24, 34, 36, 37లను చదువు).

### క్రీస్తు సమాధి చేయబడడం

ఆయన జననమునకు ముందుగానే క్రీస్తు సమాధిచేయబడే పరిస్థితులు సహా ప్రవచింపబడ్డాయి. ఆయన దుష్టులైన వారితో మరణించాలని, ధనవంతునిచే సమాధి చేయబడతారని రాయబడింది (యెషయా 53:9). ఈ వివరాలు కూడ నెరవేర్చబడ్డాయి. మత్తయి 27:57–60లో దీన్ని చూడు.

## ముగింపు

మన విశ్వాసాన్ని బలపరచడానికి యివి యింకను యితర ప్రవచనాలు గొప్పనిధిగా మనకు ప్రసాదింపబడ్డాయి. యేసు దేవుని కుమారుడని మనం నిజంగా నమ్ముతున్నామా? ఆ విశ్వాసము మీద మనం కార్యాలను జరిగిద్దాం (మత్తయి 7:21; లూకా 6:46లను చదువు).

---

సూచనలు

[1]యేసు తెలిపిన యితర సాక్షులు – తండ్రయైన దేవుడు, యోహాను, అద్భుతములు. [2]Neale Pryor, "A Prayer & Its Answer," in "Daniel, 2," *Truth for Today* (June 2001): 51.

# క్రీస్తు రెండవ రాకడపై
# (క్రొత్త నిబంధన బోధ)

"ఆయన వెళ్లుచుండగా, వారు ఆకాశమువైపు తేరి చూచుచుండిరి. ఇదిగో తెల్లని వస్త్రములు ధరించుకొనిన యిద్దరు మనుష్యులు వారియొద్ద నిలిచి -గలిలయ మనుష్యులారా, మీరెందుకు నిలిచి ఆకాశమువైపు చూచుచున్నారు? మీ యొద్దనుండి పరలోకమునకు చేర్చుకొనబడిన యీ యేసే, ఏ రీతిగా పరలోకమునకు వెళ్లుట మీరు చూచితిరో ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చునని వారితో చెప్పిరి" (అపొ. 1:10-11).

### క్రీస్తు తిరిగి వచ్చునా? అవును!

ఆయన తిరిగి వచ్చుటను గూర్చి ప్రభువు ఉపమానాలను ఉపయోగించి చెప్పారు (లూకా 12:40). దానికై "సిద్ధంగా ఉండండి" అనేది ఆయన వర్తమానం!

క్రీస్తు తిరిగి వచ్చునప్పుడు మనము పొందబోవు మహిమయుక్తమైన విజయాన్ని గూర్చి అపొస్తలులు రాశారు (1 పేతురు 5:4; 1 యోహాను 3:2). వారు ఆయన రాక కొరకు ఆశతో వేచియున్నారు (ఫిలిప్పీ. 3:20; హెబ్రీ. 9:28). ఆ దినము కొరకు ఓపికగా కనిపెట్టియుండుడని తన తోటి క్రైస్తవులను యాకోబు ప్రోత్సహించాడు (యాకోబు 5:7).

రెండవ రాకడను గూర్చి క్రొత్తనిబంధనలో 300 కంటె ఎక్కువైన లేఖన భాగాలున్నాయి. ఆ జాబితాలో యోహాను 6:40; రోమా. 2:5; 1 కొరింథీ. 1:8; 1 థెస్స. 5:2; 2 థెస్స. 1:10; 2 పేతురు 2:9; 3:12; ప్రకటన 6:17 వంటివి చేర్చబడ్డాయి.

## ఆయన మరల ఎప్పుడు వస్తారు?

క్రీస్తు తిరిగి వచ్చే సమయాన్ని కొందరు తెలిపారు. ఖచ్చితమైన సమయాన్ని నిర్ణయంగా చెప్పినవారందరు తప్పుగానే రుజువయ్యారు (ద్వితీయో. 18:22 గమనించు). ఆయన "అతి త్వరగా" వస్తున్నట్టు కొందరన్నారు. ఇది క్రొత్తదేమి కాదు (2 థెస్స. 2:1-3). మత్తయి 24లోని "గురుతులు" అనే దానిమీద ఎక్కువమంది తమ సిద్ధాంతాలను ఆధారం చేసికొంటారు. కాని ఆయన ఎప్పుడు వచ్చేది ఎవరికే తెలియదని యేసు చెప్పారు (మత్తయి 24:34, 36, 44). "ఆ దినమును గూర్చియు ఆ గడియను గూర్చియు తండ్రి తప్ప ఏ మనుష్యుడైనను, పరలోకమందలి దూతలైనను, కుమారుడైనను ఎరుగరు" (మార్కు 13:32). మనం అన్నివేళ్లలా సిద్ధంగా ఉండాలి.

## ఆయన మరల వచ్చేది ఏలాగు?

యేసు తిరిగి వచ్చునప్పుడు, ఆయన దృశ్యమైన రూపంలోనే వస్తారు (అపొ. 1:10, 11; ప్రకటన 1:7) వినిపించే విధంగా (1 థెస్స. 4:16). ఆయన హెచ్చరికచేయకుండ

వస్తారు (1 థెస్స. 5:2, 3). ఆయన కనిపెట్టని గడియలో వస్తాడు, కాని ఆయన వచ్చునప్పుడు తప్పక మనకు తెలుస్తుంది. ఆయన తన శక్తితోను మహిమతోను వస్తారు (మత్తయి 16:27; 26:64; 2 థెస్స. 1:7).

## ఆయన మరల ఎందుకు వస్తారు?

ఆయన భూమిమీద తన రాజ్యాన్ని స్థాపించడానికి రారు, ఎందుకంటె ఆయన రాజ్యము ఉనికిలోనే ఉంది (కొలస్సీ. 1:13; ప్రకటన 1:9). ఆయన దావీదు సింహాసనముమీద కూర్చుండడానికి రారు (అపొ. 2:29-32) లేదా వెయ్యేండ్లు పాలించడానికి గాని రారు (1 కొరింథీ. 15:25, 26). పైగా, ఆయన మృతుల నందరిని లేపడానికి వస్తారు (యోహాను 5:28, 29; 6:40, 44). ప్రజలందరికి తీర్పుతీర్చడానికి ఆయన వస్తారు (మత్తయి 25:31). ఆ దినమున, ఆయన బహుమానాలు యిస్తారు, శిక్షిస్తారు (మత్తయి 25:32-34, 41, 46).

## ముగింపు

రెండవ రాకడ అనే వాస్తవం మనలకు నెమ్మదిని కలుగజేయాలి (1 థెస్స. 4:18). అది దైవికమైన జీవితానికీ భక్తికీ మనకు బుద్ధి పుట్టిస్తుంది. రెండవ రాకడ నీకు ఏ భావనను కలిగిస్తుంది?

David Roper

---

## అన్న మరియు కయప

"యూదుల ప్రధాన యాజకులు ఎంతటి ప్రభావాన్ని చూపేవారంటే, వారిని నియమించడానికి గాని తొలిగించడానికిగాని రోమా ఏలికలే అధికారపగ్గాలను చేపట్టారు. క్రీ.శ.7 నుండి 14వరకు అన్న ప్రధాన యాజకుడుగా ఉన్నాడు. తాను తొలిగింపబడిన తరువాత కూడ మహాగొప్ప పలుకుబడిని ప్రయోగించుతూ కొనసాగాడు. త్వరలోనే తన కుమారుని ప్రధాన యాజకునిగా నియమించుకున్నాడు. కొద్దికాలం తరువాత, కయప అను తన అల్లుడు ప్రధాన యాజకుడౌతాడు. ఇంకను తరువాత నలుగురు కుమారులను ఆయా సమయాల్లో ప్రధానయాజకులుగా పదవికి ఎక్కించగలిగాడు. కయప నిజంగా ప్రధాన యాజకుడుగా ఉన్నప్పుడు, అన్నయు కొన్నిసార్లు ప్రధాన యాజకుడుగా పిలువబడ్డాడు. యోహాను 18:19లో కయపను కాకుండ అన్ననే ప్రధాన యాజకుడని యోహాను సూచించియుండవచ్చు. అపొ. 4:6లోను లూకా 3:2లోను అన్నయు కయపయు కలిసి ప్రధానయాజకులుగా పిలువబడ్డారు. అంటే, కయప ఆ బిరుదు కలిగియుండిన పన్నెండు సంవత్సరాలలో, ఆ స్థానానికి సంబంధించిన బహిరంగ కార్యాలను కయప జరిగిస్తుండగా, అన్న ఆ పదవికి సంబంధించి పాలసీలను, తీర్మానాలను చేస్తూ ఉండేవాడు."

*A Layman's Harmony of the Gospels*
John Franklin Carter

# గెత్సేమనే తోట: కథ రూపం

"కథ రూపంలోని ప్రసంగం" కేవలం కథను చెప్పి, కొద్దిగానో, గొప్పగానో – శ్రోతలు తమ సొంతమైన వర్తింపు చేసికొనేలా విడిచిపెడుతుంది. కొన్ని లేఖన భాగాలు కథరూపపు విధానం కొరకు పిలుపునిస్తాయి. గెత్సేమనే తోటలో క్రీస్తు అనేది అట్టి లేఖన భాగాల్లో ఒకటి. ఈ విధానాన్ని నీవు అనుసరించగోరితే, గెత్సేమనే కథతో ఉపయోగింపబడి బైబిలు సందేశాన్ని నీవు కనుగొనవచ్చు. ఈ క్రింది సమాచారం ఆలాటి భావాలను పురికొల్పే ఆలోచనలను కలిగిస్తుంది.

మేడగది మీద దృశ్యాలను రివ్యూ చేయడంతో నీవు ఆరంభించవచ్చు. గెత్సేమనేలోని ఉద్వేగాలకు యివి నాంది పలుకుతాయి.

మేడగదిని విడిచి, క్రీస్తును ఆయన శిష్యులును యెరూషలేములోని యిరుకైన వీధుల గుండా వెళ్లడాన్ని ఊహించు. "పట్టణం నిదురిస్తుంది. ఇక్కడ అలసిన యాత్రికుడు నెమ్మది లేక తన చాపపై పొర్లాడుతూ విడిచే నిట్టూర్పో, అక్కడ తన యింటికి త్వరితముగా తిరిగివచ్చే వాని కాలశబ్దమో, లేక కావలివాడు గస్తీకొట్టేటప్పుడు గట్టిగా పడుతున్న తన అడుగుల ధ్వని తప్ప, అంతా నెమ్మదిగా ఉంది,"[1]

"గెత్సేమనే దారిలో వారు కెద్రోను వాగుదాటారు, అది యిప్పుడు వర్షపునీటితో నిండి, పస్కాపండుగ నిమిత్తము వధింపబడిన జంతువుల రక్తముతో కొంచెము ఎరుపురంగుగా కన్పిస్తుంది."[2] [దేవాలయములోని దహనబలుల] "బలిపీఠం నుండి కెద్రోను వాగులోనికి చిన్న కాలువ ప్రవహిస్తుంది. ఆ కాలువలో గుండా పస్కా పశువుల రక్తము కెద్రోను వాగులోనికి పంపివేయబడుతుంది. క్రీస్తు కెద్రోనువాగును దాటే సమయంలో బలి అర్పించబడిన గొర్రె పిల్లల రక్తముతో యింకను ఎరుపు రంగులోనే ఉండి యుంటుంది. ఆయన ఆలాగు దాటేటప్పుడు, తన సొంతబలి ఆయన మనస్సుకు తేటగా తట్టియుండడం నిశ్చయం."[3]

వారు గెత్సేమనేలో ప్రవేశింపగా, "అది పున్నమి రాత్రి, మరియు ఆ తోట మృదువైన వెలుగులో జలకాలాడుతుంది. ప్రాచీనమైన ఆ వృక్షాల పైనుండిన ఒలీవ పచ్చతోకూడిన ఆకులు పిల్లగాలిచే కదులుతున్నాయి."[4] "గోధుమ వర్ణపు బెరడుతోను, గ్రే ఆకులతోను, మ్రాని గణుపులతోను కూడిన చెట్లు అందులో ఉన్నాయి."[5] "చెట్లు పూత పట్టేసరికి మే నెల వస్తుంది. అయినా హేమంత రుతువులో పంటనూర్పిడి గానుగ నుండి వచ్చే ఒలీవ నూనె సుగంధం యింకా తిరుగులాడుతునే ఉంది."[6]

క్రీస్తు ప్రభువు స్థానంలో నిన్నునీవు పెట్టుకొని, ఆయన కలతను నీవు ఒక్కసారి యోచించి చూడు. నీవు నేలమీద ఉండి, రాతి భూమిలోనికి నీ ముఖాన్ని నేలకు మోపు, దేవునికి నీ హృదయాన్ని కుమ్మరించుకున్నావనుకో. నీవు యిక్కడ ఏమివింటున్నావ్? నీవు ఏమి చేస్తున్నావ్? నీవు ఏమి వాసన చూస్తున్నావ్ లేక ఎలా ఫీలౌతున్నావో నీ జ్ఞానేంద్రియాలన్నీ ఉపయోగించి చూడు. "ముక్కు మీద పోగైయ్యింది, తన కండ్లలోనికి అది తుంపరులుగా పడి, మండుతూ, చిక్కటి రక్తమువలె భూమిమీదికి పడింది."[7]

అలసిపోయిన శిష్యుల స్థానంలో ఉన్నట్టు తరువాత, ఆలోచించు. నిద్రతో పోరాడుతూ–ఓడిపోతున్నట్టు యోచించుకో. వారు ఉన్నచోటికి క్రీస్తు వచ్చినప్పుడు, "చెట్ల మొదళ్ల యొద్ద పడవేయబడిన గోనెలవలె వారి దేహాలు పడియున్నాయి. సులభంగా జరుగుతున్న నెమ్మదియైన శ్వాసను బట్టి, ఆ ముగ్గురు, నిదిరించుతున్నారని క్రీస్తుకు తెలిసింది."[8]

దేవదూత ప్రత్యక్షమైన తరువాత, ప్రభువు మీదికి వచ్చిన ప్రశాంతతను తిలకించు. ఇది సంభవించినప్పుడు, ఆయన మోము ఎలా మారిపోయింది? శిష్యుల యొద్దకు మూడవసారి ఆయన తిరిగి వచ్చినప్పుడు, చెమటతో తడిచిన తన వస్త్రాలలో ఆయన ఎలా కన్పించారు? చల్లటి రాత్రి గాలిలో ఆయన వణకారా? ఇప్పుడు ఆయన స్వరము నమ్మికను ఎలా చిత్రించింది?

చివరిగా, జనసమూహము తోటలోనికి దూసుకొని రావడాన్ని చూస్తాం. "తోటలో గుండా మాటా పలుకులేని జనుల గుంపు గడగడమనే శబ్దంతో ప్రవేశించారు. జనులకు పైగా దివిటీలలో నుండి రాత్రిలోనికి రింగులు తిరుగుతున్న నల్లటి పొగ ఈకలు సవరించుకున్నట్టు వెళ్లుతుంది."[9] ధైర్యంగా ప్రభువు వారిని కలిసికొనడానికి ముందుకు వెళ్లినట్టు చిత్రించు. నీకొరకు నాకొరకు ఆయన మరణించ సిద్ధముగా ఉన్నారు.

---

సూచనలు

[1]A. M. Fairbairn, *Studies in the Life of Christ* (London: Hodder and Stoughton, 1889), 245. [2]H. I. Hester, *The Heart of the New Testament* (Liberty, Mo.: Quality Press, 1963), 199. [3]William Barclay, *The Gospel of John*, rev. ed., vol. 2, The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1975), 221. [4]Jamie Buckingham, *The Nazarene* (Ann Arbor, Mich.: Servant Publications, 1991), 187. [5]S. D. Gordon, *Quiet Talks About Jesus* (New York: Fleming H. Revell Co., 1910), 231. [6]Ken Gire, *Moments with the Savior* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1998), 325. [7]Walter Wangerin, Jr., *The Book of God: The Bible as a Novel* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1996), 785. [8]Ibid., 786. [9]Gire, 331.

## యెరూషలేము దృశ్యాలు



**గెత్సేమనే తోట** –యెరూషలేము తూర్పుదిశగా, కెద్రోను లోయకు అడ్డంగా, ఒలీవకొండపైనున్న ఈ తోట క్రీస్తు ప్రార్థించడానికిని తన అపొస్తలులతో నెమ్మది సమయాన్ని గడపడానికిని ఆయనకు యిష్టమైన చోటు (యోహాను 18:1, 2). మత్తయి 26:30, 36; మార్కు 14:26, 32ల్లో ఈ తోట స్థలానికి రావడానికి కొండప్రక్కనున్న ఒలీవ చెట్లు దాటుకొంటూ రావలసియున్నట్టు సూచిస్తుంది. (J. C. DeYoung, "Gethsemane," *The Zondervan Pictorial Encyclopedia of the Bible*, gen. ed. Merrill C. Tenney [Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1975], 2:706).



**పడమర దిశనున్న గోడ** – ప్రార్థించడానికిని, దేవాలయం నాశనం విషయంలో విలపించడానికిని యూదులు యింకను ఈ గోడ దగ్గర కూడతారు. హేరోదు యొక్క శిల్పశాస్త్ర కళకు సంబంధించిన నైపుణ్యానికి రుజువుగా నిలిచిన ఒక్కొక రాయి కొలతలను గమనించు.



**యెరూషలేము** –దేవాలయపు కాంప్లెక్స్ ఉత్తర భాగపు గోడ యిక్కడ చూపబడింది. దేవాలయపు చుట్టు వెనుక తట్టు హేరోదు కట్టించిన పునాది నిలపడానికి పునాది రాళ్లు భాగమైయున్నాయి. క్రీ.శ.70లో, రోమీయులచే నాశనం చేయబడకుండ మిగిల్చబడిన దేవాలయపు భాగం యిదే. వెనుక భాగాన కనిపించే రాతి డోమ్, ఒకప్పుడు మహాగొప్ప దేవాలయపు స్థానంలో నేడు నిలిచియున్న మసీదు కన్పిస్తుంది.



**"గోర్డన్స్ కల్వరి"** –1885లో క్రీస్తు సిలువ వేయబడిన చోటుగా చార్లెస్ గోర్డన్‌చే సూచింపబడింది. యెరూషలేము ఉత్తర దిశగానున్న ఈ భాగం కపాలపు కొండ అని అనబడింది. పాతనిబంధన కాలంలోని బలిపశువులవలె, క్రీస్తు బలిపీఠానికి ఉత్తరదిశన చంపబడి యుంటారనేది అతని తలంపు (లేవీ. 1:11). చర్చ్ ఆఫ్ ది హోలీ సెపల్కర్ ఉండే పారంపర్యపు చోటు, క్రీస్తు దినాల్లో పట్టణపు గవునులకు వెలుపల ఉన్న సంగతి అతడు ఎరుగు లేదు (John McRay, *Archaeology and the New Testament* [Grand Rapids, Mich.: Baker Book House, 1991], 211-12).



**యెరూషలేము పట్టణం యొక్క నమూనా** – ఈ నమూన నవీన యెరూషలేమును ప్రదర్శిస్తుంది, క్రీస్తు దినాలలోని పట్టణపు నమూనాను యిది చిత్రిస్తుంది. అంతోనియ కోట, హేరోదు నిర్మించిన దేవాలయపు ప్రతిరూపాలు వెనుక భాగం చూడవచ్చు.



**"పిలాతు"** (ఎడమ) – కైసరయలోని రోమీయుల నర్తనశాలలో కన్పించే ఈ రాతిమీద "పొంతి పిలాతు యూదయ అధిపతి" అని చెక్కబడింది. బైబిలు చరిత్ర ప్రకారము సరియైనదని ఈలాటి పురాతన వస్తు శాస్త్రం బయట పెడుతుంది.



**"రాళ్లుపరచి చదును చేయబడిన భాగం"** (కుడివైపు) – ఒకప్పుడు అంతోనియ కోటలోని భాగంగా గుర్తింపబడిన ఈ భాగం క్రీస్తు సిలువ వేయబడుటకు వెళ్లిన మార్గపు ఆరంభంగా గుర్తింపబడింది.

పూర్వచరిత్ర-

# పొంతి పిలాతు

# (మరియు క్రీస్తు మరణం)

గ్రేటస్‌ను గూర్చి నీవు ఎప్పుడైనా విన్నావా? మార్సెల్లస్ అనే పేరు నీకు ఎరుకైనదేనా? "వీరెవరో నాకు అసలు తెలియనే తెలియదు" అని నీవు అనవచ్చు. మరి పిలాతును గూర్చో? తప్పక, అతని గూర్చి నీవు వినియుంటావు. ఇది చాల ఆసక్తికరమైనది, ఎందుకంటె పిలాతు ముందు గ్రేటస్ యూదులకు గవర్నరుగా ఉండేవాడు, మార్సెల్లస్ పిలాతు తరువాత గవర్నరుగా ఉండేవాడు - వారిద్దరు పిలాతుకు ముందు వెనుకల యూదయకు గవర్నరులుగా పని చేశారు. అయితే మనం పిలాతును మాత్రమే ఎందుకు జ్ఞాపకం పెట్టుకున్నాం? ఎందుకంటె ఒక శుక్రవారం నాడు ప్రభువైన యేసు అతని ఎదుట తీర్పుకై నిలిచారు గనుక.

పిలాతును గూర్చి మనకు తెలిసిందంతా సువార్త రచనల నుండియు, యూదుల చరిత్రకారుడైన జోసీఫస్ అతని గవర్నరు పాలనను గూర్చి రికార్డు చేసినదాని నుండియు వచ్చింది.[1] అయినా, అతని గూర్చి యింకా యితర ఆధారాలు కూడ ఉన్నాయి. ఈ మూలాలనుండి ఈ పాఠం తీయబడింది. దానికితోడు ప్రభువు మరణాన్ని గూర్చి యితరుల ప్రస్తావనలను కూడ చూద్దాం.

## క్రొత్తనిబంధన లేఖన భాగాలు

రోమీయుల న్యాయవిచారణకు సంబంధించి క్రీస్తు పిలాతు ఎదుట నిలిచిన సంఘటన గాక (మత్తయి 27; మార్కు 15; లూకా 23; యోహాను 18:19), ఈ రోమా గవర్నరును గూర్చి క్రొత్త నిబంధనలో బహు తక్కువ లేఖన భాగాలున్నాయి. బాప్తిస్మమిచ్చు యోహాను తన పని ఆరంభించినప్పుడు పిలాతు గవర్నరుగా ఉన్నాడు (లూకా 3:1). పిలాతు గలిలయులలో "కొందరి రక్తము వారి బలులతో కలిపినట్టు" రిపోర్టు ఒకటి సంచలనం సృష్టించింది (లూకా 13:1) - ఒకవేళ అది తిరుగుబాటును అణచడానికి జరిగిన కార్యమేమో. క్రీస్తు మరణంలో పిలాతు యొక్క పాత్రను గూర్చి అపొస్తలుల బోధలో ప్రస్తావన జరిగింది (అపో. 4:27; 13:28; 3:13 చూడు). "పొంతి పిలాతు నొద్ద ధైర్యముగా ఒప్పుకొని సాక్ష్యమిచ్చిన యేసు క్రీస్తు" అంటూ పౌలు అతని ప్రస్తావించాడు (1 తిమోతి 6:13).

క్రొత్త నిబంధన రికార్డును గూర్చి J. G. Vos ఈ సంగ్రహాన్ని యిచ్చాడు: అది "పిలాతును విరక్తుడుగాను అనుమానస్థుడుగాను చిత్రిస్తుంది - తలబిరుసుగల రోమీయుడు, కాని రోమీయులకు సహజమైన ఘనత, న్యాయము, నిజాయితి అనే

సద్గుణాలు అతనిలో లోపించాయి. పిలాతు న్యాయాన్ని జరిపించడం కంటె సామరస్యమును సాధించగల సమర్థుడు."[2]

## ఫ్లేవియస్ జోసీఫస్ (క్రీ.శ.37-93 అనంతరం)

పిలాతు అధిపతియైయున్న దినాల్లో యూదులతో అస్థిరమైన బాంధవ్యాలను కనుపరచే మూడు సంఘటనలను గూర్చి జోసీఫస్ దాఖలు చేశాడు. (1) యెరూషలేముకు సైనికసిబ్బందిని పిలాతు పంపినప్పుడు, ధర్మశాస్త్రానికి, యూదయలో గత రోమీయుల ఆచరణలకును వ్యతిరేకంగా చక్రవర్తి విగ్రహాలను ప్రదర్శించే ప్రమాణాలను సైన్యం ఉపయోగించింది. యూదులతో సైన్యం తలపడి సంఘర్షణ జరిగిన పిమ్మట పిలాతు దానిని తొలిగించాడు.[3] (2) యూదులతో ఏర్పడిన వైరుధ్యాన్ని శాంతపరచడానికి గాను యెరూషలేములోనికి నీళ్లను తెచ్చే నీటివనరును ఏర్పాటు చేశాడు. అయినా, ఈ ప్రాజెక్టులో దేవాలయ సంబంధమైన డబ్బును ఖర్చుపెట్టినట్టు బయటపడినప్పుడు. ఆగ్రహముతో కూడిన ప్రదర్శనలను యూదులు జరపడం, అలా లేచిన వారిని పిలాతు చంపించడం జరిగింది.[4] (లూకా 13:1 కి యిది పరిస్థితులను ఏర్పరచినట్టు కొందరు తలంచుతారు). (3) తన కార్యనిర్వహణలోని కడపటి సంవత్సరంలో, సమరయలో సాయుధుల గుంపును అణచివేయడానికి పిలాతు సైన్యాన్ని ఉపయోగించాడు. ఆ గుంపు తిరుగుబాటు చేయనుద్దేశించినట్టు ఏ రుజువు లేకపోయినా, వారిమీదికి ఉరుకుటకై యుద్ధవీరులను దాచియుంచాడు. ఆ కలహంలో అనేకులు మరణించారు. యుద్ధానంతరం బ్రతికియున్న తిరుగుబాటు దారులు నిర్దాక్షణ్యంగా చంపబడ్డారు. సమరయ అధికారులు ఈ విషయంలో సిరియా గవర్నరుకు ఫిర్యాదు చేసికొన్నారు. అతడు పిలాతుపై అధికారి. అతడు పిలాతును అధికారం నుండి దింపి, విచారణను ఎదుర్కొనేలా రోముకు పంపాడు.[5]

ప్రస్తుతపు మన పాఠానికి సంబంధించి. మన అభిలాష జోసీఫస్ యొక్క సాక్ష్యంTestimonium Flavianum (యేసుని గూర్చి అతని "సాక్ష్యం"). ఈ చరిత్రకారుని మాటలుగా తరువాత కాలంలో క్రైస్తవులచే అవి ప్రక్షిప్తం చేయబడ్డాయని అనేకులు ఆలోచిస్తారు. కాని ఆ ప్రతిపాదన యొక్క కేంద్రస్థానము జోసీఫస్ వ్రాసినదేనని బహు ఎక్కువ మంది భావిస్తారు: "...మా మధ్య ప్రధానులైన మనుష్యుల సలహా ప్రకారం, పిలాతు ఆయనను సిలువ మరణానికి అప్పగించాడు. మొదట్లో ఆయనను ప్రేమించిన వారు ఆయనను విడిచివెళ్లలేదు."[6]

## ఫిలో (C. 20 B.C.-C. A.D. 50)

అలెగ్జాండ్రియావాడైన ఫిలో అనే యూదుల తాత్వికుడు, పిలాతును ప్రతివిధమైన దుర్గుణము కలవాడైయున్నట్టు నిందవేశాడు. ఫిలో అతిశయోక్తిని వినియోగించినవాడై యున్నట్టు అనేకమంది పండితులు భావిస్తారు, కాని ఈ గవర్నరుకు సంబంధించిన అతని మాటల చిత్రీకరణ అటు బైబిలు, యిటు చరిత్ర రికార్డులతో పొందిక కలిగి యుంటుంది. పిలాతును గూర్చి ఫిలో యిలా రాశాడు, "అతని లంచగొండితనము, అహంకారము, ఆస్తిని బలత్కారంగా పట్టుకొనడం, ప్రజలను బాహాటంగా

అవమానించడం, క్రూరత్వము, విచారించకుండ నేరారోపణ చేయకుండ ప్రజలను హత్యచేయడము, అంతము లేకుండ బహుమానాలను అందుకొనడము, మహా దుఃఖకరమైన అమానుషత్త్వములను గూర్చి ఫీలో తెలిపాడు."[7]

యూదులతో పిలాతుకు అపాయకరమైన సంబంధాన్ని గురించిన ఒక సంఘటనను ఫీలో దాఖలు చేశాడు. యెరూషలేములోని తన నివాసపు గోడమీద చక్రవర్తికి అర్పణచేసినట్టు కనుపరచే కేడెములను ఉంచాడు. దానికి మండిపడిన యూదుల నాయకులు తిబెరయ కైసరుకు తమ ఆక్షేపణ తెలిపారు. కైసరయలోని కైసరు ఔగుస్తు గుడిలోనికి వాటిని తీసికొని పోవునట్టు తిబెరయ ఆదేశించాడు.[8]

## కొన్నిచారిత్రిక సూచనలు

"పస్కా దినమున యేసు వ్రేలాడదీయబడినట్టు" బబులోను యూదుల టాల్మడ్ సూచిస్తుంది.[9] ఆయనకు శిక్ష విధించడంలో యూదుల నాయకులను అది సమర్థిస్తుంది.

లాటిన్ చరిత్రకారుడైన టాసిటస్ క్రీ.శ. 115-117ల మధ్య రాసినవాడు. క్రీస్తును గూర్చి యిలా సూచించాడు: "తిబెరయ పరిపాలనా కాలంలో అధిపతిగా ఉన్న పొంతి పిలాతుచే మరణదండన విధింపబడి చంపబడిన క్రీస్తు అను ఒకని నుండి వారికి ఈ పేరు వచ్చింది."[10]

Mara bar Serapion తన కుమారునికి రాసిన సిరియా ఉత్తరంలో ఈ మాటలతో క్రీస్తుని సూచించాడు: "జ్ఞానియైన తమ రాజును చంపివేయడంలో యూదులు పొందిన లాభమేమి? అది జరిగిన తరువాత వారి రాజ్యం లయమైపోయింది ... జ్ఞానియైన ఆ రాజు పూర్తిగా అంతరించాడా, అంటే అదీ లేదు; తాను యిచ్చిన ఉపదేశమునందు ఆయన జీవిస్తున్నాడు"[11] ఈ మూలము ఎప్పటిదో నిశ్చయంగా చెప్పలేం. కాని అది క్రీ.శ. 73లో రాయబడియుండవచ్చు.

1961లో పురాతన వస్తుతత్వ శాస్త్ర సంబంధమైన మొదటి రుజువు పిలాతును గూర్చి లభించింది. కైసరయలోని రోమీయుల నాటకశాలతో "పొంతి పిలాతు యూదయకు అధిపతి" అనే శిలాశాసనము లభించింది.[12]

## దైవప్రేరేపితము కాని క్రైస్త రచయితలు

ఆరిజెన్‌తో చేర్చి దైవప్రేరేపితముకాని ఆది క్రైస్తవ రచయితలు పలువురు పిలాతును ప్రస్తావించారు. జస్టిన్ మార్టియర్, టెర్టూలియన్ అనే వారు - క్రీస్తు నేర విచారన జరిగిన రోమా కోర్ట్ ఆర్డర్‌ను సూచించారు,[13] వారు నిజంగా ఈ రికార్డును చూచారా లేదా అనేది తేటగా లేదు.[14]

మనలో ఎక్కువ మందికి పిలాతు చివరి దినాలు వ్యక్తిగతమైన గొప్ప ఆసక్తిని కలిగించవచ్చు. గవర్నరు రోముకు తిరిగి పిలువబడినప్పుడు, టాసిటస్ మరణానంతరము అతడు వచ్చాడు తరువాత ఏమి జరిగింది చెప్పడానికి మనకు చారిత్రిక రికార్డులులేవు. అయితే, తనకు నేర విచారణ జరిగిన మీదట ఆత్మహత్య చేసికొన్నాడనే వ్యాపించిన పారంపర్యాన్ని ఇసూబియస్ రికార్డు చేశాడు.[15] తరువాత పారంపర్యం అతడు గేయస్

కాలంలో ఆత్మ హత్య చేసికొన్నట్టు చెప్పింది (క్రీ.శ. 37–41). అది గాల్ (నేటి ఫ్రాన్సు)లోని Vienna Allobrogum నొద్ద, గవర్నరుగా మరణం దైవికమైన తీర్పుకు ఇసూబియస్ ఆరోపించాడు.[16]

---

సూచనలు

[1]Josephus *Antiquities of the Jews* 18. 2. 2; 18. 3.1-2; *Wars of the Jews* 2. 9. 2-4. [2]J. G. Vos, "Pilate, Pontius," *The Zondervan Pictorial Encyclopedia of the Bible,* gen. ed. Merrill C. Tenney (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1975), 4:792. [3]*Antiquities of the Jews* 18:3.1; *Wars of the Jews* 2. 9. 2, 3. [4]*Wars of the Jews* 2.9.4. [5]*Antiquities of the Jews* 18.4.1,2. [6]*Antiquities of the Jews* 18.3.3. [7]Philo *Legatio ad Galium* 38. [8]Philo *De legatione ad Galium* 299-305. [9]*Mishnah,* Sanhedrin 43a, quoted in Bruce Corley, "Trial of Jesus," *Dictionary of Jesus and the Gospels,* eds. Joel B. Green and Scot McKnight (Downers Grove, Ill.: InterVarsity Press, 1992), 842. [10]Tacitus *Annals* 15. 44.

[11]Quoted in Corley, 842. [12]John McRay, *Archaeology and the New Testament* (Grand Rapids, Mich.: Baker Book House, 1991), 203-4. [13]Justin Martyr *Apology* 1. 35; 1. 48; Tertullian *Apology* 5.2; 21. 24. [14]"Acts of Pilate" by an unknown author. [15]Eusebius *Ecclesiastical History* 2.7. [16]Ibid.

---

## పిలాతు

"దేవుని యందును విజయం సాధించలేకపోవుట చూచి, పిలాతు జనసమూహం ఎదుట పళ్ళెములోని నీటితో తన చేతులు కడుగుకొని, ఈ నీతిమంతుని రక్తం విషయంలో నేను నిర్దోషిని; దీనిని మీరే చూచుకొనుడి అని చెప్పాడు. తాను బాధ్యుడన్న భావంనుండి అతడు తప్పించుకోలేక పోయాడు ... తాను నరహంతకుడైనట్టు పిలాతు భావించాడు."

*The Christ of the Gospels*
J. W. Shepard

# “అక్కడ వారు ఆయనను సిలువేసిరి”

*“వారు కపాలమనబడిన స్థలమునకు వచ్చినప్పుడు అక్కడ కుడివైపున ఒకనిని ఎడమవైపున ఒకనిని ఆ నేరస్థులను ఆయనతో కూడ సిలువవేసిరి. యేసు – తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని చెప్పెను. వారు ఆయన వస్త్రములు పంచుకొనుటకై చీట్లువేసిరి. ప్రజలు నిలువబడి చూచుచుండిరి; అధికారులు – వీడు ఇతరులను రక్షించెను; వీడు దేవుడేర్పరచుకొనిన క్రీస్తు అయిన యెడల తన్నుతాను రక్షించుకొనునని అపహసించిరి. అంతట సైనికులు ఆయన యొద్దకు వచ్చి ఆయనకు చిరకనిచ్చి – నీవు యూదుల రాజువైతే నిన్ను నీవే రక్షించుకొనుమని ఆయనను అపహాసించిరి.* ***“ఇతడు యూదుల రాజ”****ని పైవిలాసము కూడ ఆయనకు పైగా వ్రాయబడెను” (లూకా 23:33-38).*

*“అప్పుడు రమారమి మధ్యాహ్నమాయెను. అది మొదలుకొని మూడు గంటలవరకు ఆ దేశమంతటిమీద చీకటి కమ్మెను; సూర్యుడు అదృశ్యుడాయెను; గర్భాలయపు తెర నడిమికి చినిగెను. అప్పుడు యేసు గొప్ప శబ్దముతో కేకవేసి – తండ్రీ, నీచేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాననెను. ఆయన ఆలాగు చెప్పి ప్రాణము విడిచెను” (లూకా 23:44-46).*

ఈ భూమిపై లెక్కలేని కోట్లమంది మరణించారు, అయితే విభిన్నమైన మరణం ఒకటి యిక్కడుంది (మత్తయి 27:54). ఈ మరణ ప్రభావం ఎంతో విస్తారమైనదైనా, మన లేఖన భాగంలో అది నాలుగు మాటల్లో సంగ్రహింపబడింది: “అక్కడ వారు ఆయనను సిలువేసిరి” (లూకా 23:33).

## “అక్కడ”

క్రీస్తు ఎక్కడ సిలువేయబడ్డారు? గొల్గొతా అనే ఒక కఠిన స్థలంలో ఆయన సిలువవేయబడ్డారు: కల్వరి – “కపాలమనబడిన చోటు.” అది అవమానకరమైన స్థలం: అది కూడ యిద్దరు బందిపోటు దొంగల మధ్య. ఏదియేలాగున్నా, అది తగిన చోటు: అది పట్టణపు గవినివెలుపల (హెబ్రీ. 13:11, 12; అపొ. 7:58 చూడు). చివరిగా, అది స్పష్టముగా గోచరించు చోటు: జనులు ఎక్కువగా సంచరించు రహదారికి ప్రక్కనున్న చోటు (మార్కు 15:29, 30).

## “వారు”

సిలువలో క్రీస్తు మరణానికి బాధ్యులెవరు? తొలిగా, క్రీస్తు మరణానికి యూదులు

బాధ్యులు. వారు ఆయన మరణాన్ని ప్లాన్ చేశారు (మత్తయి 27:1, 2), మరియు ఆయన మరణించాలని వారుపట్టు పట్టారు (మార్కు 15:12-14). అసూయవలన, పరపక్షద్వేషం వలన వారు ఆయనను సిలువ వేయించారు. రెండవది, క్రీస్తు మరణానికి రోమా సైనికులు బాధ్యులు. ప్రభువైన యేసును సిలువపై నిలిపే కార్యక్రమాన్ని వారే స్వయంగా జరిగించారు. సంగతులు తెలియక వారాయనను సిలువవేశారు (హోషేయ 4:6). చివరిగా, క్రీస్తు మరణానికి మనం బాధ్యులం. మన పాపములు ఆయనను సిలువకు మేకులతో బిగించాయి (యెషయా 53:6; 1 కొరింథీ. 15:3; 2 కొరింథీ. 5:21).

ఆయన సిలువ వేయబడడానికి యిష్టపడకుంటే, క్రీస్తును సిలువకు పంపగల రాజకీయ పలుకుబడి యూదులకుందా? ఆయనను అక్కడికి బలవంతపెట్టుటకు చాలినంత సైన్యం రోమా సైనికులకు ఉందా? లేదు సుమీ! (యోహాను 10:17, 18; మత్తయి 26:52, 53).

ఆయన సిలువ వేయబడుటకు మన పాపములు హేతువయ్యాయి (మత్తయి 27:46). పాపము మనుష్యులను దేవునికి దూరం చేస్తుంది (యెషయా 59:1, 2). దేవుడు విడిచిపెట్టడమనేది నరకము యొక్క భయంకరమైన శిక్ష (2 థెస్స. 1:9), మరియు క్రీస్తు నరక వేదనలననుభవించారు!

## "ఆయనను"

సిలువపై దేవుని కుమారుడు మరణించారు! ఒకప్పుడు కౄరమైన హింసకు సాధనముగా ఉండినది, నేడు మంచి అంతటికి, ఘనతకు, ప్రోత్సాహమునకు, పరిశుద్ధతకు గురుతుగా నిలిచింది. ఎందుకు? అక్కడ దానిపై మరణించిన మహానీయుని బట్టి! క్రీస్తు యేసు వారి ప్రభావం చిరస్థాయిగా నిలిచియుంది, ఆయన నిజముగా దేవుని కుమారుడు!

## "సిలువ వేసిరి"

క్రీస్తు రోమీయుల సిలువపై మృతినొందారు. అది బహు ఘోరమును కఠోరమునైన హింసకు సాధనంగా ఉండేది. ఏదియెలాగున్నా, ప్రభువువారి భౌతికమైన శ్రమకు సిలువ శిఖరాగ్ర రూపం. ఆయన మరణ బాధల యొద్దకు మన మనస్సులను పోనిద్దాం[1] (మత్తయి 26:39; యెషయా 53:4ను చదువు).

## ముగింపు

ఈ సత్యం నీమీదను నామీదను ఎట్టి ప్రభావాన్ని సంక్రమించుకొంటుంది? దేవుడు మనలను ప్రేమిస్తున్నాడని, నిత్యనాశనానికి పోకుండ మనలను రక్షింపగోరుతున్నాడని తెలుపుతుంది (మార్కు 16:16; యోహాను 14:15).

---

సూచనలు

[1]యేసుని ద్రోహము చేయుట, బంధించుట, తీర్పు తీర్చుట, కొరడాలతో కొట్టుట, సిలువవేయుట అనే వాటిపై క్లుప్తంగా వివరించు.